## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | ఆదివారం 6 అక్టోబర్ 2024 | పేజీలు : 5 వేల : 2.00


## తెలంగాణ క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు..




**మన వార్త** తెలంగాణ క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో పలు అంశాలపై చర్చించారు. అనంతరం పలు నిర్ణయాలకు మంత్రులు ఆమోదం తెలిపారు. ములుగులో సమ్మక్క–సారలమ్మ వర్సిటికి తక్కువ ధరకే భూములు కేటాయించాలని నిర్ణయించారు. మద్నూర్ మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేసేందుకు ఆమోదం తెలిపారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల పరిధి పెంపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఏటూరు నాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటును ఆమోదించారు. సన్ని బియ్యానికి రూ.500 బోనస్ ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రేరాలో 54 ఉద్యోగాలు భర్తీ చేసేందుకు టీజీపీఎస్సీకి ఆదేశాలు ఇస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్ భూమి బదలాయింపునకు క్యాబినెట్ భేటీలో మంత్రులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

## మినీ మేడారం జాతర తేదీలు ఖరారు



**మన వార్త** ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో జరుగబోయే మినీ మేడారం జాతర తేదీలు ఖరారు అయ్యాయి. 2025 ఫిబ్రవరి 12 నుంచి 15 ఫిబ్రవరి వరకు జాతర జరుగనున్నట్లు అధికారులు తెలిపారు. జాతరకు సంబంధించిన ఏర్పాటు ప్రారంభించాలని రాష్ట్ర దేవాదాయ శాఖను మేడారం పూజారుల సంఘం శనివారం కోరింది. కాగా, ఈ మినీ మేడారం జాతరలో అమ్మవార్లను గద్దెలపైకి తీసుకొస్తారు. గద్దెలపైన ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి మేడారం మహా జాతర జరుగనున్న సంగతి తెలిసిందే. మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా మేడారంలో నాలుగు రోజుల పాటు జాతరను గిరిజన సంప్రదాయంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తుంటారు. ఈ నాలుగు రోజుల సమయంలో నిత్యం లక్షల మంది భక్తులు సమ్మక్క–సారలమ్మను దర్శించుకునేందుకు తరలివస్తుంటారు. సారలమ్మ, సమ్మక్క గద్దెలకు చేరే నాటి నుంచి తిరిగి వన ప్రవేశం చేసేంతవరకు దాదాపు భక్తుల సంఖ్య కోట్లకు చేరుతుంది. దీంతో మేడారం మహాజాతరలో ఫుల్ రష్ కనిపిస్తుంటుంది. రాష్ట్ర నలుమూలల నుంచి ఈ జాతరకు తరలి వస్తుంటారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## బెటాలియన్ కానిస్టేబుళ్ల ఆందోళనలపై
## పోలీస్ శాఖ సీరియస్





**మన వార్త** తెలంగాణ పోలీస్ బెటాలియన్‌లలో పనిచేసే కానిస్టేబుల్స్ చేస్తున్న ఆందోళనల పైన పోలీస్ శాఖ గుర్రుగా ఉంది. విధులను బహిష్కరించటం, రోడ్ల పైకి వచ్చి ఖాకీలే ఆందోళన చేయడం తీవ్రమైన క్రమశిక్షణ ఉల్లంఘనగా పోలీస్ శాఖ భావిస్తోంది. ఈ పరిణామాన్ని ఏమాత్రం లైట్ తీసుకోకూడదని పోలీసు శాఖ నిర్ణయించింది. పోలీసు శాఖలో పనిచేస్తూ జన జీవనానికి ఇబ్బంది కలిగేలా రోడ్లపై వచ్చి ఆందోళన చేస్తున్న పోలీసులపై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలకు పోలీస్ శాఖ సిద్ధమైనట్లు సమాచారం. పోలీస్ బెటాలియన్ కానిస్టేబుల్స్?కు సెలవుల విషయంలో పాత పద్ధతిని అనుసరిస్తామని ఇప్పటికే చెప్పినప్పటికీ ఉద్దేశపూర్వకంగా ఆందోళన చేస్తున్నారని పోలీస్ శాఖ ఆగ్రహంగా ఉంది. ఈ క్రమంలో బాధ్యులపై తీవ్రమైన చర్యలకు పోలీస్ శాఖ సిద్ధమైంది. శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా నిరసనలకు దిగిన కొంతమందిని పోలీస్ శాఖ ఇప్పటికే గుర్తించింది. కానిస్టేబుళ్ల ఆందోళన వెనుక ప్రభుత్వం అంటే గిట్టని కొన్ని రాజకీయ శక్తుల హస్తముందని పోలీస్ శాఖ అనుమానిస్తోంది.

## ఆడ బిడ్డ అని తేలితే అబార్షన్

### కామారెడ్డి జిల్లాలో కొనసాగుతున్న లింగ నిర్ధారణ టెస్టులు




**మన వార్త** అక్రమ లింగ నిర్ధారణ టెస్టుల వ్యవహారం కామారెడ్డి జిల్లాలో కలకలం రేపుతోంది. అక్రమ టెస్టులు చేస్తున్న కేంద్రాలపై ఇటీవల వరుస దాడులు చేస్తున్నా దందా ఆగట్లేదు. అడ్డాలు మార్చి గుట్టు చప్పుడు కాకుండా దందాను సాగిస్తున్నారు. ఈ వ్యవహారంపై పోలీసు శాఖ ఫోకస్ చేసింది. లింగ నిర్ధారణ టెస్టులు ఎక్కడ జరుగుతున్నాయి టెస్టుల్లో ఆడపిల్ల అని తేలితే అబార్షన్లు ఎక్కడ చేస్తున్నారనే దానిపై విచారణ చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల రాజంపేటలో లింగనిర్ధారణ టెస్టులు చేస్తున్న ముఠాను పట్టుకున్నారు. ఈ ముఠా హాస్పిటల్స్‌లో కాకుండా ఇండ్లకు వెళ్లి టెస్టులు చేస్తున్నట్టు తెలిసింది. ఈ టెస్టుల వ్యవహారం బహిరంగంగా జరుగుతుండటం గమనార్హం. లింగ నిర్ధారణ టెస్టులు, అబార్షన్ల కోసం కామారెడ్డికి జిల్లా వాసులే కాకుండా పొరుగు జిల్లాలు, మహారాష్ట్ర, కర్నాటక నుంచి వస్తున్నారు. ప్రస్తుతం అక్రమ లింగ నిర్ధారణ టెస్టులకు కామారెడ్డి కేంద్రంగా మారింది. గర్భం దాల్చిన తర్వాత కొందరు అనుమానంతో పుట్టబోయేది ఆడబిడ్డ మగబిడ్డ అని లింగ నిర్ధారణ టెస్టు చేయిస్తున్నారు.



ఈ టెస్టు చేయడం చట్టరీత్యా నేరం. ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా గర్భిణికి టెస్టులు చేసినా బయటకు వెల్లడించకూడదు. దీనిని ఆసరాగా తీసుకొని అక్రమ దందాకు తెరతీశారు. మూడేళ్ల క్రితం స్టేట్‌హెల్త్ డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు రెక్కీ నిర్వహించి టెస్టులు చేస్తున్న వారిని పట్టుకొని హాస్పిటల్‌ను సీజ్ చేశారు. కొద్ది రోజులు ఈ దందా నిలిచి మళ్లీ షూరు అయ్యింది. సీజ్ చేసిన హాస్పిటల్ నిర్వాహకులే మరో పేరుతో కొత్త హాస్పిటల్ లో టెస్టులు చేస్తున్న వ్యవహారం ఓ శిశువు అమ్మకంతో బయటపడింది. రాజంపేట మండల కేంద్రంలో ఓ ఆర్ఎంపీ డాక్టర్‌ఇంట్లో లింగ నిర్ధారణ టెస్టులు చేస్తున్నారని జిల్లా పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందింది. దీనిపై నిఘా పెట్టి వారిని పట్టుకున్నారు. సెకండ్ హ్యాండ్‌లో స్కానింగ్ మిషన్ కొని మూడేళ్లుగా టెస్టులు చేస్తున్నారు. టెస్టులు చేస్తున్న ఆర్ఎంపీతోపాటు, ఇందుకు సహకరించిన మరో ఇద్దరు ఆర్ఎంపీలు, టెస్టింగ్‌మిషన్ అమ్మిన ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ దందాలో మరి కొందరు ఉన్నారని పోలీసు ఆఫీసర్లు వెల్లడించారు. జిల్లాలో 26 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయి. అబార్షన్ చేయటానికి కామారెడ్డిలో రెండు హాస్పిటల్స్‌కు మాత్రమే హెల్త్ డిపార్ట్‌మెంట్ పర్మిషన్ ఉంది. కానీ, జిల్లాలో ఇష్టారాజ్యంగా లింగనిర్ధారణ టెస్ట్‌ల దందా కొనసాగుతోంది. ఇటీవల రాజంపేటలో పట్టుబడిన ముఠాను పోలీసులు మరింత లోతుగా విచారణ చేస్తున్నారు. టెస్టుల వ్యవహారంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎవరెవరు ఉన్నారని ఆరా తీస్తున్నారు. లింగనిర్ధారణ విషయాన్ని ఉన్నతాధికారులు సీరియస్‌గా తీసుకొని దర్యాప్తు చేస్తే దందాకు అడ్డుకట్టపడే అవకాశముంది. టెస్టుల్లో ఆడ పిల్ల అని తేలగానే కొందరు అబార్షన్‌చేయించినట్లు తెలిసింది.

## పట్టపగలే చోరీ
## వృద్ధురాలిపై దాడి



**మన వార్త** పట్టపగలే ఇద్దరు దొంగలు 65 సంవత్సరాల వృద్దురాలి పై దాడి చేసి మెడలో ఉన్న 3 తులాల బంగారు తాడును దోపిడీ చేశారు. వివరాల్లోకి వెళితే కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ నోబెల్ పాఠశాల పక్కన ఒక పాడుబడిన ఇంట్లో ఆంధ్ర ప్రాంతానికి చెందిన తిరుపతమ్మ (65) జ్యూస్ మిక్స్ వ్యాపారం చేస్తూ గత 3 ఏళ్ళుగా జీవనం సాగిస్తుంది. రోజు మాదిరిగానే శనివారం ఉదయం 9 గంటలకు పనులు ముగించి సేదతీరే సమయానికి ఇద్దరు దొంగలు కరెంట్ అధికారులమంటూ వృద్ధురాలితో మాట కలిపారు. దాదాపు అరగంట సేపు ముచ్చటించి ఒక్కసారిగా తిరుపతమ్మ ముఖం పై దాడి చేసి కత్తితో మెడపై పెట్టి బెదిరించి మెడ మీద ఉన్న 3 తులాల బంగారు తాడును తస్కరించారు. చెవి కమ్మలు లాక్కునే ప్రయత్నంలో బాధితురాలు కేకలు వేయడంతో ఆ ఇద్దరు దొంగలు పరారయ్యారు. దాడికి ముందు 25నిమిషాలపైన రెక్కీ నిర్వహించి ఎవరు లేని క్రమంలో ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారు. ఈ తతంగం చుట్టుపక్కల గల 4 సీసీ కెమెరాల్లో నిక్షిప్తమై ఉంది. సంఘటన జరిగిన కాసేపట్లోనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీఐ నాగార్జున, ఎస్ఐ మాధవరెడ్డి ఘటన స్థలానికి చేరుకొని బస్టాండ్ పరిసరాలు, చౌరస్తాలను అలర్ట్ చేశారు. తస్కరులను పట్టుకునే క్రమంలో పోలీసులు బృందాలుగా విడిపోయి గాలిస్తున్నారు. బస్టాండ్ కూతవేటు దూరంలో ఉండటంతో దుండగులు బస్ ఎక్కి వెళ్లిపోయుంటరనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనుమానితులు ఎవరైనా చుట్టుపక్కల కనిపిస్తే సమాచారమివ్వాలని, అపరిచిత వ్యక్తులతో మాట్లాడటం, పరిచయాలు చేసుకోవడం ఇలాంటి ఘటనలకు దారి తీస్తుందని

## కరీంనగర్‌లో పోలీసుల సైకిల్ ర్యాలీ




**మన వార్త** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కరీంనగర్‌లో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సీపీ అభిషేక్ మహంతి ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ నుంచి ర్యాలీగా బయలుదేరి బస్టాండ్, ఇందిరా చౌక్, మంచిర్యాల చౌరస్తా, టవర్ సర్కిల్, శాస్త్రి రోడ్, కమాన్ చౌరస్తా, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ మీదుగా పోలీసు హెడ్ క్వార్టర్స్ వద్ద ముగిసింది. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అనోక్ జయ్ కుమార్, ఏసీపీలు విజయ్ కుమార్, మాధవి, నరేందర్, వెంకటరమణ, ఇన్‌స్పెక్టర్లు కోటేశ్వర్, విజయకుమార్, జాన్ రెడ్డి, స్వామి, ప్రకాశ్‌గౌడ్, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు రజినీకాంత్, కుమారస్వామి, జానీమియా, శ్రీధర్ రెడ్డి, సురేశ్ పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మించాలని గత కొంతకాలంగా విన్నవించుకున్న పట్టించుకోని అధికారులు

**-సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్..**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 26 మన వార్త ప్రతినిధి** సుజాత నగర్ మండల కేంద్రానికి కూత వేటు దూరం లో రాజా రాజేశ్వరి బిన్నీ రైస్ మిల్లు వద్ద బొడ్డు రాము ఇంటి ముందు సరైన డ్రైనేజీ వేయస్థ లేక ఈటి వల కురిసిన వర్షాల కారణంగా వరద నీరు ఏళ్లలోకి వస్తుంటే ప్రజలు స్వచ్ఛందంగా ఆ యొక్క నీరు పోయేలా కాలువ తీసినారు .ఈ యొక్క కాలువ తీసిన చోట డ్రైనేజీ నిర్మించాలని గత నెల రోజులుగా ప్రజలు పంచాయతీ అధికారులకు విన్నవించినా పట్టించులోలేదు. విషయం తెలుసుకున్న మండల కార్యదర్శి స్థానికులతో సందర్శించినారు. ఈ సందర్భంగా వీర్ల రమేష్ మాట్లాడుతూ మండల కేంద్రనికీ కూత వేటు దూరంలో ఉన్న ఈ యొక్క రోడ్ ని డ్రైనేజ్ ని పట్టించి కాకపోవడం వలన వాహన ప్రమాదాలు రాకపోకల కు ప్రమాదం ఏర్పడిందని తెలిపారు. తక్షణమే స్పందించి డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా ఏర్పాటు చేసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని,లేక పోతే ప్రజా ఆగ్రహం గురికాక తప్పదని అధికారులని హెచ్చరించారు .

## రిజిస్ట్రేషన్ సమస్యలకు పరిష్కారం చేయాలని రెవిన్యూ శాఖ మంత్రి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 26 (మన వార్త)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో కొన్ని కాలనీల్లో వక్ఫ్ బోర్డ్ స్థలాల నెపం చూపిస్తూ, సర్వేనెంబర్ 58 నుండి 226 వరకు ఎలాంటి రిజిస్ట్రేషన్లు చేయకుండా సబ్ రిజిస్ట్రార్ నిలిపివేయడంతో, దానిని పునరుద్ధరించాలని కోరుతూ శనివారం మినిస్టర్ క్వార్టర్స్ లో రెవిన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వినతిపత్రం అందజేశారు. అనుమతులతో పాటు సంబంధిత పత్రాలు సక్రమంగా ఉన్నా, రిజిస్ట్రేషన్లు నిలిపివేయడం పట్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మంత్రికి శ్రీశైలం గౌడ్ వివరించారు. ఈ సమస్యపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ ఆదేశాలు జారీ చేశారు. యథాతతంగా రిజిస్ట్రేషన్లు అయ్యేందుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు శ్రీశైలం గౌడ్ తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో దుర్గారావు,అప్పారావు,వెంకట రమణయ్య,ఓబుల్ రెడ్డి,సత్యం,హర్షారెడ్డి, రాజేష్, రాజివ్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన ప్రభుత్వ విప్



**వేములవాడ, అక్టోబర్ 26 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి బద్దిపోచమ్మ ఆలయం వరకు సిసిరోడ్డు నిర్మాణనికి భూమి పూజ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరైభూమి పూజ నిర్వహించారు. భూమి పూజ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ,వైస్ చైర్ పర్సన్ పాల్గొనడం జరిగింది, మరియు బిఆర్ఎస్ నాయకులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఆంజనేయ ఆలయాన్ని దర్శించిన ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి



**అక్టోబర్ 26 (మన వార్త ప్రతినిధి రాజు)** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో ఆలయ ధర్మకర్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో , శ్రీ కనకదుర్గమ్మ వారిని మరియు శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివార్ల అనుగ్రహం పొందారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఈటల



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 26 మన వార్త ప్రతినిధి అంతోని** : బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మల్కాజగిరి జిల్లా సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ ఈటల రాజేందర్. పార్టీ అంతర్గత అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మల్లారెడ్డి, విక్రమ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పార్టీ నాయకులు హాజరయ్యారు.

## జాతీయ బీసీ యువజన వేములవాడ అర్బన్ మండల కమిటీ నియామకం



**వేములవాడ, అక్టోబర్ 26 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ అర్బన్ మండల కమిటీని నియమిస్తూ సంఘం జిల్లా అధ్యక్షులు దండు వినోద్ ఒక ప్రకటన విడుదల చేశారు, అధ్యక్షునిగా కోమిరే వెంకట సాయి ఉప అధ్యక్షుడిగా, మ్యాకల మనోహర్, ప్రధాన కార్యదర్శిగా కొలుగూరి జలన్, కార్యదర్శిగా పల్లెమీది శేఖర్, కోశాధికారిగా తిప్పరవేణి వినయ్, కార్యవర్గ సభ్యులుగా అగె రంజిత్, మరియు ముధంగుల గణేష్, నియమించబడ్డాడు.

## ఎస్.ఎఫ్.ఐ గండీడ్ మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**-నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం ముట్టడి విజయవంతం...**

**-ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మధు సుధన్ రెడ్డి...**




**గండిడ్. అక్టోబర్ 26.( మన వార్త ప్రతినిధి ) :** ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గండీడ్ మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి,ఎమ్మార్వో కార్యాలయం ముందు బైటాయించి స్కాలర్ షిప్ ఫీజు రియాంబర్స్ మెంట్ విడుదల చేయాలని ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మండల కార్యదర్శి మధు సుధన్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8,000 కోట్లకు పైగా కాలా సభ్యులు బకాయిలో ఉన్నాయని అన్నారు చాలామంది పేద విద్యార్థులు స్కాలర్షిప్లు అందక విద్యకు దూరమైన పరిస్థితి వస్తుందని తెలిపారు తక్షణమే ప్రభుత్వం స్పందించి స్కాలర్షి విడుదల చేయాలని అన్నారు లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పాల్గొని మండల అధ్యక్షుడు కేశవులు నాయకులు. జి .కృష్ణ, తిరుపతి, వేణు, చిన్న కేశవులు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ మురికినీటి పైపు లైను పనులు నిర్మించాలని ఎమ్మెల్యేను కలిసిన సంక్షేమ సంఘం సభ్యులు



**దుండిగల్ అక్టోబర్ 26 (మనవార్త ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రణీత్ ప్రణవ్ ఫ్లోరా కాలనీకి చెందిన సంక్షేమ సంఘం సభ్యులు స్థానిక కౌన్సిలర్ భరత్ గారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కె పి వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి భూగర్భ మురికి నీటి పనులు నిర్మించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీలో మంచినీటి సరఫరా పైపు లైను పనులు పూర్తి చేయించినందుకు సంక్షేమ సంఘ సభ్యులు ఎమ్మెల్యే వివేకానందకు ధన్యవాదాలు తెలిపారు, భూగర్భ మురికినీటి పైపు లైను పనులు నిర్మించాలని ఎమ్మెల్యే వివేకానంద్ ను కోరగా దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు నాగమణి, ఉపాధ్యక్షులు విజయ్ భాస్కర్ రెడ్డి, సభ్యులు బండి శ్రీను, కార్తీక్, రమేష్ రెడ్డి, శివ కుమార్ రెడ్డి, సుకన్య తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని ఆహ్వానం పలికిన యాదవ సంఘం



**నిజాంపేట్ అక్టోబర్ 26 (మన వార్త ప్రతినిధి రాజు)** నిజాంపేట్ యాదవ సంఘం వాసులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి సదర్ సమ్మేళన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ సంగం ప్రెసిడెంట్ కుమార యాదవ్, సురేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్,జగదీష్ యాదవ్,%ూ%.కుమార్ యాదవ్,%ూ%. జగన్ యాదవ్. రవీంద్ర యాదవ్, %ూ%.కుమార్ యాదవ్,%ూ%. మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి



**అక్టోబర్ 26బీ(మన వార్త ప్రతి నిధి శనిగరపు రమేష్)** పరకాల డిపో నుండి కాళేశ్వరం నుండి గుంటూరు వరకు వయా పరకాల మీదుగా కొత్త ఆర్టీసీ డీలక్స్ బస్సులను పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు ప్రారంభించారు. స్వయంగా ఎంఎల్ఏ గారు పరకాల బస్టాండ్ నుండి వ్యవసాయ మార్కెట్ వరకు బస్సును నడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ. 6 గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం అని అన్నారు. కార్మికుల సంక్షేమం,ఆర్టీసీ పరిరక్షణకు, ప్రయాణికుల సౌకర్యానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే బాధ్యత ఆర్టీసీ కార్మికులపై ఉందని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి బస్ సర్వీస్ ప్రారంభించేందుకు కృషి చేస్తానని అన్నారు.

## నకిలీ వరి వలన నష్టపోయిన రైతుల పొలాలను సందర్శించిన రైతు సంఘం అధ్యక్షులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 26 ( మన వార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలో నకిలీ వరి వంగడాలు వలన నష్టపోయిన రైతుల పొలాలను జిల్లా రైతు సంఘం అధ్యక్షులు సంద్ర నరేంద్ర జిల్లాకార్యదర్శి ముత్యాల విశ్వనాధం ఉపాధ్యక్షులు తాళ్లూరి పాపారావు సెక్రటరీ సలిగంటి శ్రీనివాసరావు చినమాల వెంకటేశ్వరరావు సిపిఐ మండల కార్యదర్శి భూక్యాదస్రు సంయుక్త కార్యదర్శి కోమరి హనుమంతరావు జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు సిపిఐ జిల్లా నాయకులు తాలూరు ధర్మ రావు పూర్ణచంద్రరావు పొలాలను పరిశీలించి రైతులకు తగిన న్యాయం చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల నాయకులు మూడ్ గణేష్ ముక్కెర మురళి బొడ్డు కేశవరావు మదన్ సింగ్ వీర్ల మల్లేష్ రాజేష్ మరియు రైతులు చింతలనాగయ్య కిలారు రామ చంద్రయ్య మండి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేసి వారిపాలిట దేవుళ్ళుగా మారండి..

**-ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్..**

**-రక్తదానం చేసి మిగితా వారికి ఆదర్శంగా నిలిచిన జిల్లా ఎస్పీ...**




**వేములవాడ, అక్టోబర్ 26 (మన వార్త ప్రతినిధి నందు రావు):** పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా, ఫ్లాగ్ డే, శనివారం సిరిసిల్ల పట్టణ పరిధిలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల,కరీంనగర్, మంచిర్యాల,వరంగల్ రెడ్ క్రాస్ సొసైటి వారి సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ. రక్తదాన శిబిరానికి విశేష స్పందన సుమారుగా 650 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది, యువత పాల్గొని రక్తదానం చేయగా,రక్తదానం చెసిన వారికీ ప్రశంస పత్రలను అందించి అభినందించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. అమరవీరులు సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం ప్రాణత్యాగాలు చేశారని వారి త్యాగాలను వెలకట్టలేమన్నారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి పెద్ద సంఖ్యలో యువకులు ముందుకు వచ్చి ఉత్సాహంగా పాల్గొనడం అభినందించ దగ్గ విషయం అని ,విధి నిర్వహణనే లక్ష్యంగా ప్రాణత్యాగం చేసి అమరులైన పోలీసులను ఈ సమాజం ఎప్పటికీ మరువదని, వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల ధన మాన ప్రాణాలను కాపాడుతూ సంఘవిద్రోహ శక్తుల చేతుల్లో బలైన అమర పోలీసులు వీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. రెగ్యులర్ పోలీసింగ్ తో పాటు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు,రాష్ట్రంలో ఉన్న ఎంతోమంది తలసేమియా, సికిల్ సెల్ అనీమియా,డెంగ్యూ వ్యాధిగ్రస్తులకు రక్తం చాలా అవసరం వారికి సహాయం కోసం అమరవిరుల స్మరకర్థం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సుమారు 600 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది,జిల్లాలోని యువకులు పాల్గొని విజయవంతం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు, ఆర్.ఐ లు,ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎలుగుబంటి దాడిలో గొర్ల కాపరికి తీవ్ర గాయాలు



**అచ్చంపేట (అక్టోబర్ 26):** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదర మండలం ఉదిమిళ్ల గ్రామ సమీపంలో కాళ్లమర్రి అడవిలో ఓ వ్యక్తి తన గొర్రెలను మేపుతున్న క్రమంలో శనివారం ఉదయం అతనిపై ఎలుగుబంటి దాడి చేసింది తీవ్రంగా గాయాలతో బయటపడి రక్తసిక్తమైన స్థితిలో ఉన్న గొర్ల కాపరిని ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ వ్యక్తిని 108 వాహనం సిబ్బంది మల్లేష్, రమేష్, ప్రాథమిక చికిత్స అందించి అచ్చంపేట ఆసుపత్రికి తరలించారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గొర్ల కాపరి ఎలుగుబంటి దాడిలో గాయపడ్డ వ్యక్తి నల్గొండ జిల్లా కాసరాజు పల్లి కు చెందిన అంజయ్యగా (ముసలయ్య) గ్రామస్తులు తెలిపారు.

## అహంకారపు ఆఫీసర్ విశ్వేశ్వర్ పై చర్యలు తీసుకోవాలి

**వేములవాడ,అక్టోబర్ 26 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

వేములవాడ మున్సిపల్ కార్యాలయం ముందు వార్డ్ ఆఫీసర్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం రోజున మధ్యాహ్నం భోజన సమయంలో వార్డ్ ఆఫీసర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి వార్డ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ మల్లారం అర్జున్ మాట్లాడుతూ శుక్రవారం రోజున వనపర్తి జిల్లా కొత్తకొట మునిసిపల్ కార్యాలయం నందు మేనేజర్ సమక్షంలో కొత్తకొండ మునిసిపల్ చైర్ పర్సన్ భర్త అయిన పొగాకు విశ్వేశ్వర్ అకారణంగా వార్డ్ ఆఫీసర్ మామిండ్ల జయరాములును వివాదంలో ఉన్న ఫైల్ మీద సంతకం పెట్టమని ఒత్తిడి చేయమడంతో తను నిరాకరించినందుకు చైర్ పర్సన్ భర్త అయినా పొగాకు విశ్వేశ్వర్ వార్డు అధికారి తనపై కక్ష పెంచుకుని అహంకారపూరిత ధోరణితో సాక్షాత్తు మున్సిపల్ మేనేజర్ సమక్షంలో దానికి పాల్పడినందుకు దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అలాగే ఆన్ డ్యూటీ లో ఉన్న ఉద్యోగస్తులకు రక్షణ ఇవ్వాలని డిమాండ్ చేసారు. తదనంతరం కొత్తపల్లి మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధికారులు ఆంజనేయులు పరశురాం వేణు సుధీర్ రహీం రాజేందర్ రాజేష్ మంజుల అంజమ్మ లావణ్య ,దేవేంద్ర రేష్మ స్వప్న, మేఘమాల, చంద్రకళ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ఎస్కీం వచ్చిన సమాచారం ఇవ్వాలి



**-ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్. అక్టోబర్ 26. (మన వార్త (ప్రతినిధి) :**

రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు చెందిన ఏ పథకం వచ్చినా స్థానిక ఎమ్మెల్యే మరియు ఎంపి లకు తప్పకుండా సమాచారం ఇవ్వాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. శనివారం మహబూబ్ నగర్ ఐడిఓసి లో మహబూబ్ నగర్ ఎంపీ డి కె అరుణ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా వచ్చే ఎలాంటి పథకాలకు శంకుస్థాపన కార్యక్రమంలో చేస్తున్నా, విధిగా సమాచారం అందించాలని ఆయన స్పష్టం చేశారు. ఏదో మా ప్రచారం కోసం మేము చెప్పడం లేదని, ప్రభుత్వం ఇచ్చే స్కీం లు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉంది కాబట్టి ప్రభుత్వ పథకాలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కోసం స్థానిక ఎమ్మెల్యే, ఎంపిలకు తెలియజేయాలని వారు సూచించారు.ముద్రా స్కీం యొక్క ముఖ్య ఉద్దేశ్యం పూర్తిగా పక్కదారి పడుతున్నాయి అని ఆయన మండిపడ్డారు. ఈ స్కీం పేద మధ్యతరగతి మహిళలకు, వీధి వ్యాపారుల కు ఎలాంటి ఆధారం లేని వారికోసమే ముద్రా స్కీం ను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది వారి ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచడానికి మరి బ్యాంకు లు ఎందుకు ఈ స్కీం ను విస్మరిస్తున్నారని, మహబూబ్ నగర్ లో ఎంతమందికి ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. వ్యవసాయ, రేషన్ షాపులు, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, ఇరిగేషన్, ఫారెస్ట్ , కోఆపరేటివ్, బ్యాంకు మరియు ఇతర అన్ని శాఖల పైన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు, మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే..



**శంకరపట్నం,అక్టోబర్ 26(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం గద్దపాక గ్రామంలో మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక కార్యదర్శి పలకల శ్రీనివాస్ రెడ్డి తండ్రి ప్రభాకర్ రెడ్డి ఇటీవల గుండెపోటుతో మరణించగా శనివారం దశదిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని కీశే,, ప్రభాకర్ రెడ్డి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.బాధిత కుటుంబానికి మనో ధైర్యం కల్పించారు. అనంతరం సహపక్తి భోజనం చేసి కార్యకర్తలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి,పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, మానకొండూర్ మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, తిమ్మాపూర్ మండల ప్రెసిడెంట్ మోరపల్లి రమణారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, కొత్తగట్టు మత్స్య గిరింద్ర స్వామి దేవస్థానం చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి,మండల బీసీ సెల్ ప్రెసిడెంట్ నాంపెల్లి తిరుపతి, జిల్లా మహిళా నాయకురాలు కవ్వ పద్మ, జిల్లా నాయకులు మండల ముఖ్య నాయకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ లో సీటు సాధించిన రైతు బిడ్డ ను అభినందించిన ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్. అక్టోబర్ 26. (మన వార్త ప్రతినిధి) :**

కృషి ఉంటే మనుషులు రుషులు అవుతారని ప్రవళిక నిరూపించింది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని హన్వాడ మండలం, కొనగట్టు పల్లి కి చెందిన రైతు దంపతులు ఇప్పలి సరళ ఇప్పలి రాములు కుమార్తె ఇప్పలి ప్రవళిక కు నీట్ పరీక్ష లో 2053 ర్యాంకు సాధించి, వరంగల్ , కాకతీయ మెడికల్ కాలేజీ లో సీటు సాధించిన సందర్భంగా ప్రవళిక కుటుంబ సభ్యులు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కలిశారు. ఈ సందర్భంగా ఆయన ప్రవళిక కు శుభాకాంక్షలు తెలియజేసి, అభినందించారు. డాక్టర్ అయిన తర్వాత పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత లక్ష్యం నిర్ణయించుకొని, అందుకు తగ్గట్టుగా కృషి చేయాలని ఆయన తెలిపారు. యువత ప్రవళిక ను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన తెలిపారు.

## ఆది శ్రీనివాస్ కు ఘన సన్మానం..



**జమ్మికుంట, అక్టోబర్ 26( మన వార్త ప్రతినిధి):**

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత జమ్మికుంటకు తొలిసారి ఓ ప్రైవేటు ఫంక్షన్ కు హాజరు కాగా మున్నూరు కాపు సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర కార్యదర్శి పొనగంటి మల్లయ్య ఆధ్వర్యంలో శనివారం జమ్మికుంట మండల కేంద్రంలో శాలువా తో ఘనంగా సన్మానించారు. మున్నూరు కాపు సంఘం వర్ధిల్లాలని, ఆది శ్రీనివాస్ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఏబూషి శ్రీనివాస్, కౌన్సిలర్లు పొనగంటి రామ్మూర్తి, మేడిపల్లి రవీందర్, పొనగంటి సారంగం, ధర్మారం సింగిల్ విండో వైస్ చైర్మన్ మేడిపల్లి మొగిలి, నాయకులు ఆకుల నారాయణ ,కామిశెట్టి మల్లయ్య, పొనగంటి రవీందర్, పొనగంటి విష్ణు, మధు, రమేష్ ,తిరుపతి, ఉపేందర్ ,సతీష్, సురేష్, కుమార్, ఏ బూసి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు..



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 26 (మన వార్త ప్రతినిధి)**

కొత్తగూడెంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు విజయవంతం చేసేందుకు అందరు సహకరించాలి ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, జారే ఆదినారాయణ భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెంలో ఈ నెల 28 నుండి రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను జయప్రదం చేసేందుకు అందరు సహకరించాలని ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, జారే ఆదినారాయణ పిలుపునిచ్చారు. శనివారం కొత్తగూడెం విద్యానగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, జారే ఆదినారాయణ పాల్గొన్నారు.నిర్వహిస్తున్నట్లు వివరించారు. జాతీయ స్థాయిలో నైపుణ్యత కలిగినటువంటి రిఫరీలతో క్రీడలను నిర్వహిస్తామని, ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా జిల్లా కేంద్రం కొత్తగూడెంలో కబడ్డీ ఫీవర్ మొదలైందని మీడియా మిత్రులు మన జిల్లా కేంద్రంలో జరుగుతున్న రాష్ట్ర పోటీలకు సంబంధించిన విషయాలను తమ ప్రచార మాధ్యమాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా తెలియచేసి జిల్లా ఖ్యాతిని పెంచేందుకు సహకరించాలన్నారు. ఈ సమావేషంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్, జనరల్ సెక్రటరీ స్వాతిముత్యం, మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నాగేంద్ర త్రివేది, తూము చౌదరి, నాయకులు పెదబాబు, జెవిఎస్ చౌదరి, కౌన్సిలర్లు వై శ్రీనివాస్ రెడ్డి, తలుగు అనిల్, నాయకులు రాయల శాంతయ్య, మైనారిటీ నాయకులు మహమ్మద్ గౌస్, అయూబ్ ఖాన్, జానీ భాయ్, మహిళా నాయకురాళ్లు హైమావతి, వాణిరెడ్డి, రమాదేవి, సుప్రియ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డిపేట లింగన్నపేట కొత్తపల్లి గ్రామాలలో ,సీఎం ఎఫ్ ఆర్ చెక్కుల పంపిణీ



**గంభీరావుపేట మండలం ,అక్టోబర్ 26 మన వార్త ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యండి హమీద్ ఆదేశాల మేరకు గ్రామ శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో మల్లారెడ్డిపేట లింగన్నపేట కొత్త పెల్లి గ్రామాలలో, సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ జరిగింది.మల్లారెడ్డి పెట గ్రామానికి చెందిన యండి ఇస్మాయిల్ 25,000 వేల రూపాయలు, లిన్నపేట గ్రామానికి చెందిన , పర్ష స్వామి గారికి 20,000 వేల రూపాయలు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేదలకు అండదండగా ఉంటూ ఆర్థిక పరంగా ఆదుకుంటుందని ప్రజా పాలన లో తెలంగాణ ప్రజలకు అన్ని వర్గాల వారికి బాసటగా ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో ఈ ప్రాంత ముద్దుబిడ్డ తెలంగాణ ఉద్యమ నేత రోజుకు 18 గంటలు బడుగు బలహీన వర్గాల కోసం గ్రామాల అభివృద్ధి కోసం పనిచేస్తున్నా సిరిసిల్ల నియోజకవర్గం ఇంన్చార్జి కేకే మహేందర్ తెలిపారు,ఈ సందర్భంగా ,సీఎం అఫ్ ఆర్ చెక్కులు పొందిన లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించిన పెద్దలకు పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు సతీష్ రెడ్డి, కాస శ్రీనివాస్ , మేడ భాస్కర్, ఏ ఎంసి వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి డైరెక్టర్ యండి అజాం, మండల యూత్ అధ్యక్షులు గంగి స్వామి, మండల బీసీ సెల్ అధ్యక్షులు గుర్రం నాగరాజు గౌడ్, జిల్లా కిసాన్ సెల్ జాయింట్ సెక్రెటరీ దమ్మ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ సోషల్ మీడియా (గౌరీ) శంకర్, కొత్తపెల్లి మాజీ సర్పంచ్ రాజనర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ రాజనర్సింలు, పెద్దూరు గణేష్ తాజోద్దిన్ నరేష్ ఇర్ఫాన్ జాఫర్, రాజిరెడ్డి శెట్టి రవి కూటం ఎల్లయ్య బాల్ రెడ్డి లు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదీతరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 200 యూనిట్లు దాటితే 10రూపాయల ఫిక్సడ్ చార్జీలను రూ.50కి ఎలా పెంచుతారు



**-హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్..**

**సైదాపూర్ అక్టోబర్ :26(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**

విద్యుత్ చార్జీల పెంపును రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోకుంటే, ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరించి, పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ విద్యుత్ చార్జీలను పెంచడం శోచనీయమని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ విమర్శించారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఒక ప్రకటనలో ఈ విధంగా పేర్కొన్నారు. 200 యూనిట్లు దాటితే ప్రస్తుతం ఉన్న రూ.10 ఫిక్స్ డ్ చార్జీలను, రూ.50కి పెంచాలని డిస్కమ్లు ప్రతిపాదించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఇదేనా పేదలకు ఇచ్చే గృహలక్ష్మిపై రేవంత్ రెడ్డి సర్కారుకు ఉన్న చిత్తశుద్ధి అని ఎద్దేవా చేశారు. ఆచరణకు అమలు కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అప్రకటిత విద్యుత్ కొరతను సృష్టించడమే కాకుండా, కరెంటు కోతలకు తోడు విద్యుత్ ఛార్జీలను పెంచడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. విద్యుత్ అంటే వ్యాపారం కాదని రాష్ట్రాన్ని పరుగులు పెట్టించే రథచక్రం అని పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో, గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగానికి, మిషన్ భగీరథ కు రూ.1200 కోట్లను సబ్సిడీ ఇచ్చిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని ప్రజలు ఆలోచన చేయాలన్నారు. విద్యుత్ చార్జీల పెంపును ప్రజలు చైతన్యవంతులై కాంగ్రెస్ ప్రభుత్వం తీరును ఎండ కట్టాలని తీవ్రంగా వ్యతిరేకించాలని,ప్రజలపై కరెంట్ చార్జీల భారం మోపి.. సంపద పెంచుకోవాలనే ఆలోచన చేయటం దుర్మార్గమన్నారు. విద్యుత్ సంస్థల బలోపేతం కోసం చేసే ఖర్చు భారం కాదని, అది ప్రభుత్వ బాధ్యత అన్నారు. అదనపు ఆదాయం కోసం 18 వేల కోట్ల అదనపు భారం మోపాలన్న కాంగ్రెస్ సర్కారు ఆలోచనే ప్రజా వ్యతిరేకమైనదని అభివర్ణించారు. విద్యుత్ సంస్థలు ప్రతిపాదించిన ఛార్జీలను నిర్ద్వంద్వంగా తిరస్కరించాలని కోరారు. కేసీఆర్ అధికారంలో ఉన్నపుడు పదేళ్ల పాటు రాష్ట్ర ప్రజల మీద ఒక్క రూపాయి భారం వేయలేదన్నారు. డిస్కంలు చేసిన ప్రతిపాదన పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచేలా ఉంది.

## పోలీసు అమరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి



**-ఉత్సవంగా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు**

**-పట్టణ పురవీధుల గుండా అమరవీరులను స్మరించుకుంటూ కొనసాగిన సైకిల్ ర్యాలీ.**

**-సైకిల్ ర్యాలీని ప్రారంభించి అందులో పాల్గొన్నారు.**

**గజ్వేల్ అక్టోబర్ 26(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

ఈ సందర్భంగా గజ్వేల్ ఏసీపి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ఈరోజు సైకిల్ ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సైకిల్ ర్యాలీ ముఖ్య ఉద్దేశం పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను ప్రజలకు తెలియజేయాలని సదుద్దేశంతో మరియు పోలీసులు చేసే కఠినతరమైన విధులను ప్రజలకు తెలియజేయాలని ఉద్దేశంతో నిర్వహించడం జరుగుతుందని. పోలీసు అమరవీరులను అనునిత్యం స్మరించుకుంటూ, నిరంతరం ప్రజలలో చిరస్మరణీయంగా ఉండటానికి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలలో పోలీసుల సత్సంబంధాలను మెరుగుపరుచుకోవడానికి బాగా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ సిఐ సైదా, అడిషనల్ సీఐ ముత్యంరాజు, ట్రాఫిక్ సిఐ మురళి, తొగుట సిఐ లతీఫ్, గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, మర్కుక్ ఎస్ఐ దామోదర్, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి, జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్, మరియు పోలీస్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్



**-తాసిల్దార్ కార్యాలయం ముట్టడి వినతి పత్రం అందజేత**
**-ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కళ్యాణ్ కుమార్**
**గంభీరావుపేట అక్టోబర్ 26 మన వార్త ప్రతినిధి**

పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కళ్యాణ్ కుమార్ డిమాండ్ చేశారు గంభీరావుపేట మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి తాసిల్దార్ కార్యాలయం ముట్టడించడం జరిగింది .ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 8300 కోట్ల బకాయి ఉందన్నారు ప్రభుత్వాలు మారిన విద్యార్థుల భవిష్యత్తు మారడం లేదని విమర్శించారుగతంలో సీఎం రేవంత్ రెడ్డి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేస్తామని మీడియా ముఖంగా మాట్లాడి మాటలకే పరిమితమైన సీఎం రేవంత్ రెడ్డి ఇది సిగ్గుచేటు విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి లేనిపక్షంలో మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉద్యమాలకు వెనుకాడమని హెచ్చరిస్తున్నాం.తక్షణమే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్ అవినీష్. ప్రణయ్. తరుణ్ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## వెలిచాల రామచందర్ రావు కు శ్రద్ధాంజలి శ్రీరాజరాజేశ్వర సంస్కృత విద్య సంస్థలు



**వేములవాడ అక్టోబర్ 26 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

శ్రీరాజరాజేశ్వర సంస్కృత కళాశాలాలో వార్డెన్ గా సేవలురాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయం లో పర్యవేక్షకులు గా పలు ఆలయ వివిధ శాఖలను విధులు నిర్వహించిన రామచంద్రరావు రాజన్న అనుబంధ విద్యా సంస్థ అయిన శ్రీ రాజరాజేశ్వరి సంస్కృత పాఠశాల మరియు కళాశాల కు వార్డెన్ గా సేవలు అందించారు విద్యార్థులకు అమ్మ నాన్న లాగా ఎప్పుడు అడిగితే అన్నం అప్పుడు పెట్టించేవారు కష్టాల్లో ఉన్న ఏ విద్యార్థికైనా నేనున్నానంటూ భరోసా ఇస్తూ ఎవరినైనా ప్రేమతో ఆప్యాయతగా ఉండేవారు అని సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ మల్లారెడ్డి అధ్యాపకులు పూర్వ విద్యార్థులు తెలిపారు తన విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదిగిన ఇల్లు కట్టు కుంటున్నారని తెలిసినా ఏమైనా ఆర్థిక సాయం కావాలనా అని అడిగేవారని అందరిని ప్రేమతో చూసేవారని ఎంతో మంచి వ్యక్తిని కోల్పోయామని బాధాతప్త హృదయం తో ఆయన కు శ్రద్ధాంజలి ఘటిస్తూ మౌనం పాటించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా ఆవుల మల్లారెడ్డి వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి ఉపన్యాసకులు చందా ప్రకాష్ భక్తార్ అనిత అధ్యాపకులు నాగజ్యోతి నాగరాజు శ్రీకాంత్ శర్మ రవి శ్రీలత సుమలత సిహెచ్ తిరుపతి, ఏం శిరీష పూర్వ విద్యార్థులు పరుశురాం యాదగిరి తదితరులు శ్రీ రాజరాజేశ్వర సంస్కృత పాఠశాల కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలు విడుదల చేయాలని తహశీల్దార్ కు వినతి..




**జమ్మికుంట, అక్టోబర్ 26( మన వార్త ప్రతినిధి):**

ఎస్ఎఫ్ఐ జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు నాయకులు నిరసన తెలిపారు. పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని తహసీల్దార్ రమేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 6500 పైగా పెండింగ్లో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ లు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. వాటిపైన ఇంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్చ పెట్టిన దాఖలాలే లేవన్నారు. గత కొన్ని రోజుల ముందు డిగ్రీ కళాశాల యజమాన్యాలు కళాశాలలకు బంద్ చేసి ధర్నా నిర్వహిస్తే కొంత విడుదల చేస్తానని హామీ ఇచ్చిన పరిస్థితి ఉంది కానీ ఇంతవరకు దానిని అమలు చేయకపోగా కనీసం ఆ అంశంపై చర్చ కూడా పెట్టలేని పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు కళాశాల యజమాన్యాలు అనేక ఇబ్బందులు పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. తక్షణమే బకాయి ఉపకార వేతనాలు, ఫీజు రిబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు .లేనియెడల రానున్న రోజుల్లో మంత్రుల ఎమ్మెల్యేల కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కలకోట అఖిల్ సందేశ్ సిద్దిక్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## సంజీవయ్యనుఆదర్శంగా తీసుకోవాలి పదవీ విరమణ సన్మాన సభలో టీపీసీసీ సభ్యులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 26 ( మన వార్తా ప్రతినిధి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణ విషయమైనప్పటికీ కాటం సంజీవయ్య పదవివిరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సభకు వచ్చిన కేటిపిఎస్ ఉద్యోగులను చూస్తుంటే ఆయన గొప్పతనం, మంచితనం స్పష్టంగా కనపడుతుందని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. ఆయన మాట్లాడుతు విధినిర్వహణలో అంకితభావంతో పని చేస్తు యూనియన్ లకు అతీతంగా కార్మికులతో సన్నిహితం ఉంటూ వారి అభిమానం పొందటం చాలా గొప్ప విషయమన్నారు. నలుగురికి మంచి చేయాలనే ఆయన ఆలోచన ధోరణి చూస్తే వారి మంచితనం అర్థం అవుతుందని ఆయన శేష జీవితం సమాజ సేవకు అంకితమవ్వాలని ఆశిస్తూ పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ ఆన్లైన్ సభ్యత్వ నమోదు..



**జమ్మికుంట, అక్టోబర్ 26( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట మండల%శీ%లోని వావిలాల, నగరం, నాగారం గ్రామాల్లో మండల సభ్యత ప్రముఖ ఆకుల రాజేందర్, బిజెపి మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు ఆధ్వర్యంలో గ్రామాలు పర్యటిస్తూ పోలింగ్ బూత్ అధ్యక్షుల ద్వారా ప్రజలకు స్వాగతం పలుకుతూ నరేంద్ర మోడీ అభ్యర్థిగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాసాని సత్తయ్య, తూడి గణేష్, స్వరూప రాణి, మేడిపల్లి సమ్మయ్య, సదానంద చారి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు బాగుపడితే తల్లిదండ్రులకు అంతకంటే మంచి అదృష్టం ఏదీ ఉండదు




**-సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి..**
**-ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలి..**
**-మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరము మరియు చట్ట ప్రకారం నేరం...**
**గజ్వేల్ అక్టోబర్ 26(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

ఈ సందర్భంగా గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, మాట్లాడుతూలి కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, గురించి వివరించారు ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100,, సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434 స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఒక రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుందని. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపవద్దని, రాంగ్ రూట్ లో వాహనాలు నడపవద్దని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలిపారు. హెల్మెట్ ధరించడం వల్ల ఎంతోమంది ప్రాణాలు కాపాడుకున్నారని హెల్మెట్ భారంగా కాకుండా బాధ్యతగా ధరించాలని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తా



**-పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి..**
**జమ్మికుంట, అక్టోబర్ 26(మన వార్త ప్రతినిధి):**

ప్రైవేటు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అన్ని ఆసుపత్రులలో నగదు రహిత వైద్య సేవలు అందించే విధంగా శాయశక్తుల కృషి చేస్తానని, రాజ్యాంగంలో కల్పించబడ్డ హక్కులను దరి చేర్చడమే లక్ష్యంగా పనిచేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం జమ్మికుంట పట్టణ కేంద్రంలో పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. జమ్మికుంట కు విచ్చేసిన నరేందర్ రెడ్డి కి స్థానిక యువత అయ్యప్ప టెంపుల్ నుండి గాంధీ విగ్రహం వరకు బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు.మహాత్మా గాంధీ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు అనుమతులు ఇచ్చే సమయంలో కఠినతరమైన నిబంధనలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఫైర్ సేఫ్టీ,క్రీడా మైదానాలు, నీటి వసతుల తదితర అంశాలను ప్రభుత్వం పరంగా అందించేందుకు కృషి చేస్తారని అన్నారు.రాబోయే రోజుల్లో ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు మినిమమ్ బేసిక్ శాలరీ ( %వీదీూ% )అమలు జరిగే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల యజమాన్యాలకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదలకు సహకరిస్తానని హామీ ఇచ్చారు.రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలనికోరారు.ప్రతి ఒక్క పట్టభద్రుడు నవంబర్ 6 లోపు తమ యొక్క ఓటు నమోదును చేసుకోవాలని పిలుపునిచ్చారు. మిస్డ్ కాల్ క్యాంపెయిన్ ద్వారా ఓటరు నమోదు కార్యక్రమం చేపడుతున్నామని ప్రతి ఒక్కరూ ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు అర్జున్, చిరంజీవి, రత్నాకర్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘ భవనం కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కి వినతిపత్రం



**చందుర్తి మండలం. అక్టోబర్ 26 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

రాజన్న సిరిసిల్ల జిల్లా,చందుర్తి మండల కేంద్రం లో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు తుపాకుల రవి ఆధ్వర్యంలో, ముదిరాజ్ మండల సంఘ సభ్యులు శనివారం వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణం కోసం , మరియు మరిగడ్డ గ్రామంలో మృత్య కారులు చేపలు అమ్ముకోవడానికి షెల్టర్ వసతి కోసం షెడ్డు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేసి భవన నిర్మాణాన్ని త్వరలోనే చేపడుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో చందుర్తి ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు,జంగిలి సురేష్, ప్రధాన కార్యదర్శి జీడీ వెంకటేశం, ముదిరాజ్ సంఘ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు హనుమకొండ జిల్లా డిఆర్వోవై.వి.గణేష్



**హన్మకొండ అక్టోబర్ 26(మన వార్త ప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్)**: ఉజ్వల భవిష్యత్తు కలిగిన యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాలు లో యువత మత్తు పదార్థాల నియంత్రణపై హనుమకొండ జిల్లా డి.ఆర్.ఓ వై.వీ గణేష్, సెంట్రల్ జోన్ డిసిపి సలీమా, ఇతర శాఖల అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నియంత్రణ కు తీసుకుంటున్న చర్యలపై అధికారులు వివరించారు అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవడంలో తమ కుటుంబీకుల బాధ్యత కీలకం అని అన్నారు. తమ పిల్లల ఆహారపు అలవాట్లపై ప్రతి రోజు నిఘా ఉండాలన్నారు. ఎదిగే టీనేజ్ పిల్లల పట్ల తల్లిదండ్రుల ప్రత్యేక శ్రద్ధ అవసరం అని అన్నారు. చదువు చెప్పే టీచర్ తమ విద్యార్థి యొక్క ఆలోచన విధానాలు , వారి వ్యవహార శైలి , అలవాట్ల పై ప్రత్యేక శ్రద్ధ అవసరం అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు అయిన విద్యార్థిని దగ్గరలో ఉన్న అధికారుల ప్రభుత్వ,ప్రైవేట్ రెసిడెన్సీయల్ పాఠశాలల చుట్టుపక్కల అవారణాల్లో ఉన్న ఎ ఒక్క పన్ షాప్, సిగరెట్ విక్రయ దుకాణాల పట్ల ప్రత్యేక నిఘా అవసరం అని అన్నారు అనుమానాస్పందంగా తిరిగే వాహనాలు కనిపిస్తే వెంటనే డయల్ 100,టోల్ ఫ్రీ1908 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డవో నారాయణ,జిల్లా సంక్షేమఅధికారి జయంతి,తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ ని కలిసిన



**-భాషోపాధ్యాయ ఎస్ ఎల్టీ టీ ఎస్ బృందం..**

**హన్మకొండ అక్టోబర్26(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):**ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం భాషోపాధ్యాయులకు పదోన్నతులు కల్పించినందుకు రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ ప్రభుత్వానికి కృతజ్ఞతా సభ నిర్వహించింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి భాషోపాధ్యాయ బృందాన్ని అభినందించారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుని, వేర్వేరుగా మర్యాద పూర్వకంగా కలిసి ఎస్ఎల్టిఎ రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్, ఎస్ఎల్టిఎ బృందం శాలవాలతో ఘనంగా సన్మానించి, మెమొంటోలను అందజేశారు.